

# పల్లె వెలుగు


తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
No: KNL/3`78(D)/2026`2028






Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - పేజీలు - 08 వెల - 05/-









2లో

# డిసెంబర్‌లో గ్లోబల్ సమ్మిట్ 2.0..

## స్మార్ట్ ఆటోలకు లక్షా 50 వేల సబ్సిడీ.. తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కేబినెట్ భేటీలో పలు కీలక, సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు, రవాణా రంగాలకు సంబంధించి కేబినెట్ ఆమోదం తెలిపింది. రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0: రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ సదస్సును డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్నారు. సదస్సు విజయవంతం కోసం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, వివేక్ నేతృత్వంలో ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు.



## సెప్టెంబరులో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సెప్టెంబరులో భారత్‌కు రానున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొననున్నట్లు ఏఎన్ఐ వార్తాసంస్థ వెల్లడించింది. 2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన భారత్.. 18వ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సు 'బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అనే అజెండాతో సాగనుంది. 2026 ఆరంభంలో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ నుంచి భారత్ స్వీకరించింది.

2



## ఇరాన్ పోరులో అమెరికా బలగాల్లో మనోధైర్య సమస్య?..

ఇరాన్‌తో సైనిక ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, హర్మూజ్ జలసంధిపై అమెరికా నియంత్రణ సాధించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో అమెరికా దళాలలో మనోధైర్యం క్షీణిస్తోందన్న కథనాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కథనాలను అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ తీవ్రంగా ఖండించారు. ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'లో పరిస్థితులు క్షీణించాయంటూ వస్తున్న కథనాలు పూర్తిగా వాస్తవ దూరమని ఆయన స్పష్టం చేశారు.

2




## స్వాతంత్య్ర దినోత్సవానికి ఒక రోజు ముందు ఢిల్లీ హైకోర్టు, విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు

దేశ రాజధాని ఢిల్లీలో ఆగస్టు 15 స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ముంగిట తీవ్ర కలకలం రేగింది. వేడుకలకు ఒక్క రోజు ముందే ఢిల్లీ హైకోర్టుతో పాటు ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు సందేశాలు రావడం భద్రతా దళాలను తీవ్ర అప్రమత్తం చేసింది

## హిందూ కుటుంబాలను వేధిస్తూ.. మైనారిటీలకు ఉచిత విద్యుత్ ఇస్తారా?

2



పాతబస్తీలో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఉచిత విద్యుత్ పథకం అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన... కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. పాతబస్తీలోని మైనారిటీలు విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని, అందుకే వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామనే రీతిలో సీఎం మాట్లాడటాన్ని రాంచందర్ రావు తప్పుబట్టారు.



2

## రాహుల్ గాంధీకి భారీ ఊరట.. సావర్కర్ వ్యాఖ్యల కేసు కొట్టేసిన సుప్రీం

## నేను కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదు: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో బయట నుంచి వచ్చిన వారి పెత్తనం ఎక్కువైందంటూ తాను చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో రాజకీయ చర్చ నడుస్తున్న వేళ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన స్పష్టం చేశారు.



2



## నల్సార్ విద్యార్థులపై వేటు: మీరెవరు జోక్యం కావడానికి?.. బీసీఐపై సీజేఐ ఆగ్రహం

2

హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ విద్యార్థుల విషయంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తీసుకున్న వివాదాస్పద నిర్ణయంపై భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ తీవ్రంగా స్పందించారు. ఈ విషయంలో మీరు జోక్యం చేసుకోవద్దని బీసీఐని ఆయన గట్టిగా హెచ్చరించారు. సీజేఐ జోక్యంతో పాటు ఇతర వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో బీసీఐ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐ హాజరుకావడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు విద్యార్థులు ప్రచారం చేపట్టారు.

పల్లె వెలుగు

# డిసెంబర్‌లో గ్లోబల్ సమ్మిట్ 2.0..

## సెప్టెంబరులో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!

బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశాలు

ఇటీవలే భారత్‌కు వచ్చిన ఇరాన్ విదేశాంగ మంత్రి

పశ్చిమాసియా భద్రతలో భారత్ మరింత కీలక పాత్ర పోషించగలదని వ్యాఖ్య

ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ భారత పర్యటనకు ప్రాధాన్యం

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సెప్టెంబరులో భారత్‌కు రానున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొననున్నట్లు ఏఎన్ఐ వార్తాసంస్థ వెల్లడించింది. 2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన భారత్.. 18వ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనుంది.భారత్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సు 'బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అనే అజెండాతో సాగనుంది. 2026 ఆరంభంలో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ నుంచి భారత్ స్వీకరించింది.పెజెష్కియాన్ పర్యటనకు మరో ప్రాధాన్యం ఉంది. 2024 అక్టోబరులో రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ప్రాంతీయ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించారు.ఇరాన్ 2024లో బ్రిక్స్‌లో పూర్తిస్థాయి సభ్యత్వం పొందింది. అదే సమయంలో ఈజిప్ట్, ఇథియోపియా, యూఏఈ కూడా కూటమిలో చేరాయి. 2025లో ఇండోనేషియా సభ్యత్వం పొందడంతో బ్రిక్స్ పూర్తిస్థాయి సభ్యుల సంఖ్య 11కి చేరింది.ఇటీవలే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ భారత్‌కు వచ్చారు. బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఆయన.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడంలో భారత్ మరింత కీలక పాత్ర పోషించగలదని చెప్పారు. అవసరమైతే భారత్ చేపట్టే నిర్మాణాత్మక ప్రయత్నాలను స్వాగతిస్తామని స్పష్టం చేశారు.హార్ముజ్ జలసంధిలో వాణిజ్య భద్రతకు ఇరాన్ కట్టుబడి ఉంటుందని అరాఘ్చీ తెలిపారు. సైనిక పరిష్కారం కంటే చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడమే మార్గమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ భారత్ పర్యటనకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

## స్మార్ట్ ఆటోలకు లక్షా 50 వేల సబ్సిడీ.. తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు



హైదరాబాద్,

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కేబినెట్ భేటీలో పలు కీలక, సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు, రవాణా రంగాలకు సంబంధించి కేబినెట్ ఆమోదం తెలిపింది.

### కేబినెట్ కీలక నిర్ణయాలు

రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0: రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ సదస్సును డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్నారు. సదస్సు విజయవంతం కోసం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, వివేక్ నేతృత్వంలో ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈసారి ఇన్వెస్ట్ తెలంగాణ థీమ్‌తో సదస్సు జరగనుంది. రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఆగస్టు 15 నుంచే ప్రారంభం కానుంది. రేపు మధ్యాహ్నం నుంచి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. కొత్తవి, పాతవి కలుపుకుని రాష్ట్రంలో మొత్తం 3 కోట్లకు పైగా రేషన్ కార్డులు ఉండనున్నాయి. రైతులకు ఈసారి కూడా సన్నవడ్లకు బోనస్ అందించాలని కేబినెట్ నిర్ణయించింది. అయితే ప్రభుత్వం సూచించిన 7 రకాల వరి వంగడాలకు మాత్రమే ఈ బోనస్ వర్తిస్తుంది.ఏటీసీలను యంగ్ ఇండియా స్కూల్ పరిధిలోకి తెస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్య నియంత్రణ, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో 18,766 ఆటోలు నడుస్తుండగా.. వాటిలో ప్రతీ డీజిల్, పెట్రోల్ ఆటోను స్మార్ట్ ఆటోలుగా మార్చాలని నిర్ణయించారు. ఈ మార్పునకు ప్రతి ఆటోకి రూ. లక్షా 50 వేల సబ్సిడీ ఇవ్వనున్నారు.మక్తల్ - నారాయణపేట ఎత్తిపోతల పథకం ఫేజ్-2 కు ఆమోదం తెలిపింది.

## ఇరాన్ పోరులో అమెరికా బలగాల్లో మనోధైర్య సమస్య?..

స్పందించిన రక్షణ మంత్రి

హోర్ముజ్ పై నియంత్రణ సాధించామన్న ట్రంప్

అమెరికా బలగాల్లో మనోధైర్యం క్షీణిస్తోందంటూ కథనాలు

ఆ కథనాల్లో నిజం లేదన్న అమెరికా రక్షణ కార్యదర్శి

ఇరాన్‌తో సైనిక ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, హార్ముజ్ జలసంధిపై అమెరికా నియంత్రణ సాధించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో అమెరికా దళాలలో మనోధైర్యం క్షీణిస్తోందన్న కథనాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కథనాలను అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ తీవ్రంగా ఖండించారు. ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ 'యూఎస్ఎస్ అబ్రహాం లింకన్'లో పరిస్థితులు క్షీణించాయంటూ వస్తున్న కథనాలు పూర్తిగా వాస్తవ దూరమని ఆయన స్పష్టం చేశారు. అయితే, మధ్యప్రాచ్యంలో ఇరాన్‌పై సుదీర్ఘంగా సాగుతున్న వైమానిక, నావికా దాడులు, కఠినమైన వాతావరణ పరిస్థితుల వల్ల అమెరికా వైమానిక, నావికా బలగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు అసోసియేటెడ్ ప్రెస్ వర్గాలు వెల్లడించాయి. హార్ముజ్ జలసంధి మార్గం ద్వారా వాణిజ్య నౌకల రాకపోకలను పునరుద్ధరించామని ట్రంప్ పేర్కొనగా... అమెరికా విధించిన ఆంక్షలు, దిగ్బంధనాన్ని అధిగమించేందుకు ఇరాన్ భద్రతా సవాళ్లను విసురుతూనే ఉంది. ఈ తరుణంలో మిలిటరీ దళాల్లో సరైన వసతులు, నిద్రలేమి, మానసిక ఒత్తిడికి సంబంధించి వస్తున్న వార్తలను అమెరికా రక్షణ శాఖ 'అతిశయోక్తి'గా అభివర్ణించింది.

## రాహుల్ గాంధీకి భారీ ఊరట..

సావర్కర్ వ్యాఖ్యల కేసు కొట్టేసిన సుప్రీం

క్రిమినల్ కేసు, దిగువ కోర్టు సమన్లు రద్దు

యూపీ ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని గుర్తించిన సుప్రీం

2022 భారత్ జోడో యాత్రలో రాహుల్ వ్యాఖ్యలు

153ఏ, 505 సెక్షన్ల కింద దిగువ కోర్టు సమన్లు

ప్రభుత్వ అనుమతి తీసుకోలేదంటూ కేసును కొట్టివేసిన సుప్రీంకోర్టు

సావర్కర్‌పై వ్యాఖ్యలకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై కొనసాగుతున్న క్రిమినల్ పరువునష్టం కేసును సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కేసు కొనసాగించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా తీసుకోవాల్సిన అనుమతి పొందలేదని కోర్టు స్పష్టం చేసింది.జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. అవసరమైన ప్రభుత్వ అనుమతి లేకుండా కేసు కొనసాగించలేమని పేర్కొంటూ రాహుల్ గాంధీ పిటిషన్‌ను అనుమతించింది. దీంతో దిగువ కోర్టు జారీ చేసిన సమన్లను కూడా రద్దు చేసింది.2022లో మహారాష్ట్రలో సాగిన భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ సావర్కర్‌పై వ్యాఖ్యలు చేశారు. సావర్కర్ బ్రిటీషర్లకు సేవకుడిగా వ్యవహరించారని, బ్రిటీష్ ప్రభుత్వం నుంచి పెన్షన్ తీసుకునేవారని ఆరోపించారు.ఈ వ్యాఖ్యలపై న్యాయవాది నృపేంద్ర పాండే దిగువ కోర్టును ఆశ్రయించారు. రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం కలిగించడంతో పాటు వర్గాల మధ్య విభేదాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదు చేశారు.దీంతో దిగువ కోర్టు ప్రాథమికంగా కేసు విచారణకు అర్హమైనదేనని భావించింది. భారతీయ శిక్షాస్మృతిలోని 153ఏ, 505 సెక్షన్ల కింద రాహుల్‌కు సమన్లు జారీ చేసింది.అయితే సుప్రీంకోర్టు విచారణలో కీలక లోపం బయటపడింది. ఈ సెక్షన్ల కింద కేసు కొనసాగించేందుకు అవసరమైన ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ అనుమతి తీసుకోలేదని తేలింది. దీంతో ఆ లోపాన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు మొత్తం క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను రద్దు చేసింది.

## నేను కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదు: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో బయటి నుంచి వచ్చిన వారి పెత్తనం ఎక్కువయిందన్న రాజగోపాల్ రెడ్డి

రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలతో పార్టీలో రేగిన దుమారం

తాను పార్టీ నేతలను విమర్శించలేదన్న మునుగోడు ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీలో బయట నుంచి వచ్చిన వారి పెత్తనం ఎక్కువైందంటూ తాను చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో రాజకీయ చర్చ నడుస్తున్న వేళ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ఎక్కడా కాంగ్రెస్ పార్టీ నాయకులను కానీ, పార్టీని కానీ విమర్శించలేదని... విమర్శించబోనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని... భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధి కూడా ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోనే తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతానని స్పష్టం చేశారు.పార్టీని నమ్ముకుని దశాబ్దాలుగా జెండా మోసిన అసలైన కాంగ్రెస్ నాయకులకు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రజాపాలనలో తగిన గుర్తింపు లభించాలనే ఉద్దేశంతోనే తాను మాట్లాడానని ఆయన చెప్పారు. సీమాంధ్ర పాలకులు, కాంట్రాక్టర్ల చెప్పుచేతల్లో తెలంగాణ ప్రభుత్వం లేదా పార్టీ నడవకూడదని సూచించారు. ప్రజాపాలన అంటే కేవలం పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల కోసం కాదని... పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేయాలని స్పష్టం చేశారు.

## స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందు ఢిల్లీ హైకోర్టు, విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు

ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు

రంగంలోకి దిగిన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

ఇప్పటికే ఢిల్లీ వ్యాప్తంగా భారీ భద్రత

దేశ రాజధాని ఢిల్లీలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముంగిట తీవ్ర కలకలం రేగింది. వేడుకలకు ఒక్క రోజు ముందే ఢిల్లీ హైకోర్టుతో పాటు ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు సందేశాలు రావడం భద్రతా దళాలను తీవ్ర అప్రమత్తం చేసింది.హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌తో పాటు విమానాశ్రయ అధికారులకు వచ్చిన ఈ బెదిరింపు లేఖలతో పోలీసులు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు వెంటనే రంగంలోకి దిగాయి. హైకోర్టు ఆవరణ, విమానాశ్రయ ప్రాంగణాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తూ సోదాలు చేపట్టాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇప్పటికే రాజధాని




వ్యాప్తంగా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేయగా, ఈ బెదిరింపులతో సున్నితమైన ప్రభుత్వ భవనాలు, ఎయిర్‌పోర్ట్, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రాంతాల వద్ద నిఘాను మరింత కట్టుదిట్టం చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యగా అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో తనిఖీలను తీవ్రతరం చేసినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.

## హిందూ కుటుంబాలను వేధిస్తూ.. మైనారిటీలకు ఉచిత విద్యుత్ ఇస్తారా?: రాంచందర్ రావు ఫైర్

పాతబస్తీలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని రేవంత్ చెప్పారన్న రాంచందర్ రావు

విద్యుత్ బిల్లులు చెల్లించని మైనార్టీలపై సానుభూతి ఎందుకని ప్రశ్న

ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు

పాతబస్తీలో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఉచిత విద్యుత్ పథకం అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన... కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. పాతబస్తీలోని మైనారిటీలు విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని, అందుకే వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామనే రీతిలో సీఎం మాట్లాడటాన్ని రాంచందర్ రావు తప్పుబట్టారు. నిబంధనలు పాటించడం లేదని, నిబంధనల ఉల్లంఘన జరిగిందనే సాకుతో హైడ్రా ద్వారా పేద హిందూ కుటుంబాల ఇళ్లను కూల్చివేస్తున్నప్పుడు చూపించని సానుభూతిని, విద్యుత్ బిల్లులు చెల్లించని మైనారిటీల విషయంలో ఎందుకు చూపిస్తున్నారని నిలదీశారు.ఒకవైపు సామాన్య పేద హిందూ కుటుంబాలపై హైడ్రాను ప్రయోగిస్తూ వేధింపులకు గురిచేస్తూ... మరోవైపు మైనారిటీల సంక్షేమం పేరుతో వారు బిల్లులు కట్టకపోవడాన్ని సమర్థిస్తూ ప్రోత్సహించేలా మాట్లాడటం కాంగ్రెస్ నైజానికి నిదర్శనమని మండిపడ్డారు. హిందువుల ప్రయోజనాలను పణంగా పెట్టి మైనారిటీలను ప్రసన్నం చేసుకునే బుజ్జగింపు రాజకీయం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని, ఖిలాఫత్ ఉద్యమం నాటి నుంచి నేటి వరకు వారి విధానంలో ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు.

## నల్సార్ విద్యార్థులపై వేటు: మీరెవరు జోక్యం కావడానికి?.. బీసీఐపై సీజేఐ ఆగ్రహం

నల్సార్ గ్రాడ్యుయేట్ల నమోదును నిలిపివేస్తూ బీసీఐ ఉత్తర్వులు

బీసీఐ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన సీజేఐ సూర్యకాంత్

తాను కూడా విద్యార్థిగా నిరసనల్లో పాల్గొన్నానని చెప్పిన సీజేఐ

తీవ్ర విమర్శలు, సీజేఐ జోక్యంతో ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న బీసీఐ

బీసీఐ చర్య చట్టవిరుద్ధమన్న సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్

హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ విద్యార్థుల విషయంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తీసుకున్న వివాదాస్పద నిర్ణయంపై భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ తీవ్రంగా స్పందించారు. ఈ విషయంలో మీరు జోక్యం చేసుకోవద్దని బీసీఐని ఆయన గట్టిగా హెచ్చరించారు. సీజేఐ జోక్యంతో పాటు ఇతర వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో బీసీఐ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐ హాజరుకావడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు విద్యార్థులు ప్రచారం చేపట్టారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన బీసీఐ, విచారణ పూర్తయ్యే వరకు 2026 బ్యాచ్‌కు చెందిన నల్సార్ గ్రాడ్యుయేట్లను న్యాయవాదులుగా నమోదు చేయవద్దని దేశంలోని అన్ని రాష్ట్రాల బార్ కౌన్సిళ్లకు నిన్న ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రచారానికి ఎవరు సూత్రధారులో తేల్చేందుకు నివేదిక ఇవ్వాలని యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్‌ను కోరింది.బీసీఐ చర్యపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది అస్సలు ఆమోదయోగ్యం కాదు. నేను కూడా విద్యార్థిగా ఉన్నప్పుడు నిరసనల్లో చురుగ్గా పాల్గొన్నాను. ఇది నాకు, విద్యార్థులకు మధ్య జరగాల్సిన సంభాషణ. ఇందులో జోక్యం చేసుకోవడానికి వాళ్లెవరు?" అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఈ వివాదంపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు బీసీఐని ఆదేశించింది. నల్సార్ విద్యార్థులు లేదా అధ్యాపకులపై ఎలాంటి శిక్షాత్మక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది.అంతకుముందు బీసీఐ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ తీవ్రంగా ఖండించారు. ఇది ఏకపక్షం, చట్టవిరుద్ధమని పేర్కొంటూ బీసీఐ ఛైర్మన్ మనన్ కుమార్ మిశ్రాకు లేఖ రాశారు. భావప్రకటనా స్వేచ్ఛను వినియోగించుకున్నందుకు న్యాయ విద్యార్థులను భయపెట్టడమేనని, రాజ్యాంగబద్ధమైన అధికారితో విభేదించినంత మాత్రాన వారిని వృత్తిలోకి రాకుండా అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

# ముస్లింల చిరకాల స్వప్నం సాకారం.. ఓర్వకల్లులో షాదీఖానాకు స్థలం మంజూరు!

-అధికారిక పట్టా పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి

- ఎమ్మెల్యే చొరవపై ముస్లిం మైనార్టీల హర్షం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఓర్వకల్లు మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీల దశాబ్దాల కల నెరవేరింది. నూతన షాదీఖానా నిర్మాణానికి అవసరమైన స్థలానికి సంబంధించిన అధికారిక పట్టాను రెవెన్యూ యంత్రాంగం మంజూరు చేసింది. తహసీల్దార్ విద్యాసాగర్ జారీ చేసిన ఈ పట్టా పత్రాలను కర్నూలు మాధవీ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా అందజేశారు. పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌరు చరితారెడ్డి, ప్రముఖ నాయకులు గౌరు వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ముస్లిం పెద్దలకు వీటిని స్వయంగా అందజేశారు.

ఎమ్మెల్యే కృషికి ముస్లింల కృతజ్ఞతలు:

ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి ముస్లిం కుటుంబాల శుభకార్యాలకు ఎంతో ఉపయోగపడే షాదీఖానా నిర్మాణానికి స్థలం కేటాయించేలా చొరవ చూపినందుకు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి దంపతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి స్థల సమస్యను పరిష్కరించడం పట్ల సమాజం తరఫున హర్షం వ్యక్తం చేశారు.

భారీగా తరలివచ్చిన నాయకులు, పెద్దలు:

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు డి. నాగిరెడ్డి, టీడీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందరెడ్డి, ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎస్. ఫిరోజ్, ప్రముఖ నాయకులు రాంభూపాల్‌రెడ్డి, అన్వర్, అయూబ్, అబ్దుల్లా, మస్తాన్‌లతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం పెద్దలు, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

---



పల్లె వెలుగు:వికసిత భారత్ లక్ష్యంగా
ఉద్యమిద్దాం.పరాయి పాలన సంకెళ్లు తెంచేందుకు ఉరితాడు సైతం పూల మాలగా మార్చిననేలఇది మువ్వన్నెల జెండా నీడగా స్వాసించేందుకుకోట్లాది గుండెలు రగిల్చిన విప్లవాగ్ని ఇది

మన్యం అడవుల్లో తెల్లదొరల తలపై విల్లంబుని ఎత్తిపెట్టిన అల్లూరి సీతారామరాజు నడయాడిన వీరభూమి ఇదిస్వరాజ్యం నాజన్మహక్కు అన్న పిలుపు నందుకొని సహాయ నిరాకరణతో గర్జించి పల్నాడు పులిగా నిలిచిన

కనగంటి హనుమంతు రక్తం చిందిన గడ్డ ఇది భరతమాత దాస్య సుంఖలాలు తెచ్చేందుకు తమ సర్వస్వాన్ని దేశానికే దార పోసి జైలుగోడల మధ్య శ్వాస విడిచిన అమరజీవి గాడిచర్ల సర్వోత్తమరావు స్ఫూర్తి ఇచ్చిన గడ్డ ఇదికోటి మంది తెలుగు వారి గొంతుకగా మారి స్వాతంత్ర నినాదాల వెల్లువను కురిపించిన టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్యసాహసాల నిలయం ఈ తెలుగు గడ్డ.గాంధీ సత్యాగ్రహం మార్గంలో నడుస్తూ మహిళలనుచైతన్య పరిచిన దుర్గాబాయి గర్జించిన తెలుగు నేల ఇదిదేశానికి అస్తిత్వరూపం ఇచ్చేందుకు జాతి గర్వించేలాజెండాను రూపొందించిన కూరిమి వీరుడు పింగళి వెంకయ్య కలల రూపం ఈ స్వాతంత్రరక్తంతో రాశారు వారు మన స్వేచ్ఛా కావ్యం ప్రాణాలను బలంగా పెట్టి ఇచ్చారు.ఈ స్వాతంత్రం సంక్షోభాలు ఎన్ని ఎదురైనా సవాళ్లు ఎన్ని ముంచెత్తినతెలుగు వీరుల త్యాగాల సాక్షిగా నవభారత కీర్తిని నిలబెడుదాం.బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రపోయిన ప్రతి అమరవీరుడికిశతకోటి వందనాలు

భారత మాత దాస్య శృంఖలాలు
తెంచి భారత్ కువిముక్తి కల్పించారు.త్యాగ నిరతితోనే
ప్రగతి సాధ్యమని నాటి పోరాట స్ఫూర్తిని గుండెల్లో నింపుకొనినేటి ఆధునిక భారత్ సవాళ్లను అధిగమించేందుకు అక్షరాస్యతను పెంచి ఆర్థిక చైతన్యాన్ని నింపుదాం
నాటి వీరుల త్యాగాల పునాదుల
మీద నవభారత నిర్మాణంలో
మన వంతు పాత్ర పోషిద్దాం.కులమతాల భేదం మరిచి ప్రాంతీయ సమానతత్వంతో వికసత్ భారత్ లక్ష్యంగా ఉద్యమిద్దాం.జయహో భారత్ వర్ధిల్లాలి అమర వీరులత్యాగాల స్ఫూర్తి(స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన తెలుగు వీరుల అమర ప్రస్థానం స్మరిస్తూ రాసిన కవిత)నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం ఆర్థికవేత్త రచయిత

మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి కరీంనగర్.

# 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం.

**➔స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పోలీస్ రిహార్సల్స్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**➔ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తుతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు.**

**➔ఆకర్షణగా నిలువనున్న పోలీస్ కవాతు, వివిధ శకటాల ప్రదర్శన మరియు జాగిలాల అద్భుత విన్యాసాలు.**






పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా పోలీస్ కవాతు రిహార్సల్స్ ను నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు పెరేడ్ కమాండర్ గా,ద్వితీయ పెరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ బాబు పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు.ముందుగా పెరేడ్ కమాండర్ జిల్లా ఎస్పీ కి గౌరవ వందనం సమర్పించి కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, ఎస్పీ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దక చేరుకొనగా, అనంతరం అతిథి ప్రసంగం ముగిసిన అనంతరం ద్వితీయ పరేడ్ కమాండర్ బాబు పరేడ్ మార్చింగ్ నిర్వహించినారు. ఆద్యంతం సాగిన ఈ కవాతు రిహార్సల్స్ లో పోలీస్ అధికారులు, ఏ ఆర్ పోలీసులు,సివిల్ పోలీసులు,హోంగార్డ్స్ సిబ్బంది, ఎన్ సి సి విధ్యార్థులు,స్కౌట్ విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన బాగుందని ఉందని, 15-08-2026 తేది శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించు కవాతు ఇంకా అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు తెలియజేశారు. అనంతరం పోలీసు జాగిలాలు "హాని,మార్షల్ " గ్రౌండ్ నందు చేసిన విన్యాసాలు చూపరులను మంత్రముగ్ధులను చేసింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు,ప్రజా ప్రతినిధులు,పట్టణ ప్రజలు,పాఠశాల విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకొని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంగా చేసుకుంటూ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్, అడిషనల్ ఎస్పీఅడ్మిన్ ఎస్.ఖాదర్ బాష , ఏఆర్ అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ , రిజర్వు ఇన్స్పెక్టర్లు ఆర్.ఎస్.ఐ లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరులో హర్ ఘర్ తిరంగా





బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 14: 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బండి ఆత్మకూరులో శుక్రవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని సుస్మిత, ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు, రఫీ తదితరులు విద్యార్థులతో భవిష్య పాఠశాల కూడలి వరకు ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పద్మావతమ్మ పాల్గొని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాశాఖ అధికారులు యశోద,మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంట జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి జాతీయ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండాను గౌరవించాలని కోరారు. దేశానికి స్వాతంత్రం సాధించడంలో ఎందరో వీరులు అమరులైనారని వారందరికీ నివాళులర్పించాలని విద్యార్థులలో దేశభక్తి సామాజిక బాధ్యత పెంపొందించే నినాదాలు నిర్వహించారు. విద్యార్థులలో దేశం పట్ల గౌరవం బాధ్యత కలిగి క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.


# టీడీపీ సీనియర్ నాయకులు గోపాలరావు గారిని పరామర్శించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.





పల్లె వెలుగు నంద్యాల రూరల్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చిరకాల మిత్రులు అయిన రైతునగరం గోపాలరావు ని మంత్రి స్వయంగా పరామర్శించారు. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైన గోపాలరావు ఆసుపత్రిలో చికిత్స పొంది, అనంతరం డిశ్చార్జ్ అయ్యి ప్రస్తుతం తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు గోపాలరావు నివాసానికి చేరుకుని ఆయనను, వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా గోపాలరావు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో పూర్తిస్థాయిలో కోలుకోవాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గోపాలరావు కుటుంబానికి పార్టీ మరియు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల జిల్లా పార్టీ ఆఫీస్ సెక్రటరీ రాజేష్ (బుజ్జి), మాజీ కౌన్సిలర్ మిద్దె ఉసేని, ఉర్దూ డిఐ అస్మద్దీన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ స్వామి నాయక్ పలువురు స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# సబ్జా గింజలు తో జాతి పిత గాంధీ చిత్రం

నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 14 . (పల్లె వెలుగు ):నంద్యాల లకు చెందిన డి మాణిక్య రావు ఒక ప్రవేట్ బ్యాంకు లో పనిచేస్తు శుక్రవారం 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మన జాతి పిత అయిన గాంధీ చిత్రం ను సబ్జా గింజలు తో చిత్రం ను వేయడం జరిగినది. చిత్రం ను వేయడానికి దాదాపు 2 గంటల సమయం పట్టినది వారు తెలిపారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలి



మహానంది, పల్లె వెలుగు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని మహానంది పి.తహశీల్దార్ రమాదేవి పేర్కొన్నారు.శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఉత్సాహంగా నిర్వహించారు. తహశీల్దార్, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో పర్యవేక్షణలో గ్రామంలోని జడ్పీ పాఠశాల విద్యార్థులతో వీధుల గుండా ర్యాలీ సాగింది. అనంతరం విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకొని మానవహారంగా నిలబడి వందేమాతరం గేయాన్ని ఆలపించారు.'దేశ నిర్మాణంలో భాగస్వాములు' అనే నినాదంతో సాగిన ర్యాలీ దేశభక్తి, జాతీయ సమైక్యత, క్రమశిక్షణ, పౌర బాధ్యతలను చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# నంద్యాల పట్టణ కేంద్రంలో కన్నుల పండుగగా హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నిర్వహణ.

-ర్యాలీని ప్రారంభించిన న్యాయశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ.

-జాతీయ స్ఫూర్తితో మార్మోగిన నంద్యాల పట్టణ వీధులు..

-ఉత్సాహంగా పాల్గొన్న పట్టణ ప్రజలు, విద్యార్థులు మరియు అధికారులు.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల పట్టణ కేంద్రంలోని టేక్కే మార్కెట్ యార్డ్ నందు నేడు హర్ ఘర్ తిరంగా' ర్యాలీ ప్రారంభానికి ముందు 'నశా ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఐఏఎస్ మరియు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం టెక్కె మార్కెట్ యార్డ్ నుండి 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా , మరియు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ ఎస్ ఖాదర్ భాషా ప్రారంభించారు.. హర్ ఘర్ తిరంగా ర్యాలీకి పట్టణ ప్రజల నుండి విశేష స్పందన లభించడంతోపాటు జాతీయ స్ఫూర్తితో నంద్యాల పట్టణ పురవీధులు






మార్మోగాయి.టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్ మీదుగా గాంధీ చౌక్ వరకు కొనసాగింది. అనంతరం అక్కడి నుంచి తిరిగి మార్కెట్ యార్డ్‌కు చేరుకుంది. జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలు చేస్తూ భారీ సంఖ్యలో ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు మరియు అధికారులు ర్యాలీలో పాల్గొనడంతో పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. 'జై హింద్', 'భారత్ మాతాకీ జై' వంటి నినాదాలతో ర్యాలీ మార్మోగింది.దేశ సమైక్యత, సార్వభౌమత్వం, జాతీయ ఐక్యతను ప్రతిబింబించేలా నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నంద్యాలలో దేశభక్తి స్ఫూర్తిని చాటుతూ విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్.

**మొక్క ఎలా పెరుగుతుందో అలాగే యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అంది పుచ్చుకోవాలి : జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



మొక్క ఎలా పెరుగుతుందో అలాగే యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అలాగే అంది పుచ్చుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు.

శుక్రవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణంలో (సి ఎస్ ఆర్) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వృక్షారోపణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్, ట్రైనీ కలెక్టర్ ప్రియాంక, జిల్లా అధికారులతో కలిసి మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ.. మనదేశ యువత చాలా తెలివైందని దేశ ప్రగతిలో అత్యంత ముఖ్య కారకలుగా భావింపబడతారని తెలిపారు. మొక్క ఎలా పెరుగుతుందో అలాగ యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. యువత దేశ ప్రగతిలో భాగస్వాములై ఒక్కొక్క రంగంలో వారు విజయం సాధించేలా దేశ అభివృద్ధి వైపు ముందడుగు వేయాలన్నారు. పదిమందికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఈ మొక్క పెరుగుతున్న కొద్దీ నా ఆశయం కూడా నెరవేరుతుందని భావిస్తున్నాను అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటం తో పాటు భవిష్యత్ తరాల వారికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చు అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి కేవలం ఆర్థిక అభివృద్ధితోనే కాకుండా ప్రజల సంతోష, ఆరోగ్యం, విద్య వంటి ప్రమాణాలతో కూడి ఉంటుందని ప్రజలు సంతోష సూచిక మెరుగుపడేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాలన్నారు.

ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ.. మన దేశంలో ప్రతి ఒక్కరూ విద్యావంతులై, జ్ఞానాన్ని పెంపొందించుకుని, భారతదేశాన్ని జ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని నేను కోరుకుంటున్నాను అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సి ఎస్ ఆర్ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూళ్లలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి అవకాశం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 14:ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు, నంద్యాల జిల్లాలోని ఏపీ మోడల్ స్కూళ్లలో ఖాళీగా ఉన్న బోధనా పోస్టులను గెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయడానికి అనుమతి లభించింది.విద్యార్థులకు బోధనా ప్రక్రియలో అంతరాయం కలగకుండా, విద్యా సంవత్సరంలో అకడమిక్ నష్టాన్ని నివారించేందుకు అర్హత కలిగిన గెస్ట్ టీచర్ల సేవలను వినియోగించుకోవడానికి ఈ అవకాశం కల్పించారు.బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో పీజీటీ ఎకనామిక్స్ పోస్ట్ భర్తీకి అనుమతి లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ ఆబుదుర్ రాఫీ తెలిపారు

ఎంపికైన గెస్ట్ టీచర్లకు ప్రతి పీరియడ్‌కు 250/- చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తారు. నెలకు గరిష్ఠంగా 48 పీరియడ్లు, అంటే నెలకు గరిష్ఠంగా 12,000/- వరకు చెల్లింపు ఉంటుంది. ఈ సదుపాయం ఆగస్టు 2026 నుండి ఏప్రిల్ 2027 వరకు వర్తిస్తుంది.

ఎంపిక విధానం

గెస్ట్ ఫ్యాకల్టీ ఎంపికను పాఠశాల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీ నిర్వహిస్తుంది. ఇంటర్వ్యూ అనంతరం డెమో క్లాస్ నిర్వహించి, అర్హతలు కలిగి మెరిట్ సాధించిన అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ఎంపిక పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన జరుగుతుంది. ఈ సేవ ద్వారా భవిష్యత్తులో రెగ్యులర్ ఉద్యోగ నియామకంపై ఎటువంటి హక్కు ఏర్పడదు. విద్యార్థులకు అకడమిక్ నష్టం కలగకుండా ఎంపిక ప్రక్రియను ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుండి ఏడు రోజుల్లోపు పూర్తి చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశించిందని ప్రిన్సిపాల్ వివరించారు .అర్హత కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను సంప్రదించి ఎంపిక ప్రక్రియకు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు.



# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా జీ.ఎస్. నాగరాజు

**-పార్టీ అధిష్టానానికి, జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు**

**-పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని వెల్లడి**

**-నియామకం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు**




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ప్రముఖ నాయకుడు జీ.ఎస్. నాగరాజు నియమితులయ్యారు. పార్టీ పట్ల ఆయన కనబరుస్తున్న అంకితభావం, నిరంతర సేవలను గుర్తించిన అధిష్ఠానం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా జీ.ఎస్. నాగరాజు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ---"పార్టీ రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పించి నాపై అమితమైన నమ్మకం ఉంచిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులకు, రాష్ట్ర కోర్ కమిటీ పెద్దలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే నా ఎంపికకు మార్గదర్శనం చేసి ప్రోత్సహించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు అక్కంతోట రామకృష్ణ పరమహంస నా విజయానికి కారకులైన పార్టీ సీనియర్ నాయకులు, శ్రేయోభిలాషులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

పార్టీ ఎదుగుదలే ప్రథమ లక్ష్యం: పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, సంస్థాగత బలోపేతానికి మునుపటి కంటే మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీని ముందుంచేందుకు అహర్నిశలు శ్రమిస్తానని వెల్లడించారు.

హర్షం వ్యక్తం చేసిన శ్రేణులు: జీ.ఎస్. నాగరాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులవడం పట్ల బీజేపీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఆయనకు ఈ బాధ్యతలు దక్కడం పట్ల పలువురు నేతలు అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో పార్టీ మరింత పటిష్టంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి



దొర్నిపాడు ఆగస్టు 14 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండల పరిధిలోగలఎం,పీ,పీ,ఎస్ రెగ్యులర్ దొర్నిపాడు, చాకరాజు వేముల,అదేవిధంగాజడ్పీ,హెచ్,ఎస్ కిష్టిపాడు ,దొర్నిపాడు, కొత్తపల్లె పాఠశాలల నందు స్కూల్ అసిస్టెంట్ హిందీ ఇంగ్లీష్ ,సోషల్, సబ్జెక్టుల్లో విద్యార్థులకు విద్యను బోధించుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరుతున్నట్లు మండల విద్యాధికారి మనోహర్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ ఎస్ దొర్నిపాడురెగ్యులర్ ఎంపీపీ ఎస్ (బిసి) పాఠశాల, చాకరాజు వేములలో అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ ఎస్ జి టి ,తెలుగుఉపాధ్యాయులు అదేవిధంగా క్రిష్టిపాడు, దొర్నిపాడు, కొత్తపల్లె జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ హిందీ,సోషల్,ఇంగ్లీష్ సబ్జెక్టులనుబోధించుటకుఅభ్యర్థులుదరఖాస్తుచేసుకోవాలన్నారు,జడ్పీహెచ్ఎస్ కిష్టిపాడు స్కూల్ అసిస్టెంట్ సోషల్ దొర్నిపాడు, సోషల్ ,ఇంగ్లీష్ పోస్టులకు ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరుచున్నామన్నారు, దరఖాస్తు వెంట విద్యార్హత జిరాక్స్ ఫారములు జత చేసి మండల విద్యాధికారి కార్యాలయంలో ఈనెల 16 నుండి 21 లోపు అందజేయాలన్నారు, గడువు ముగిసిన తరువాత వచ్చిన దరఖాస్తులనుస్వీకరింప బడవనారున్నారు, ఎస్ జి టి ఉపాధ్యాయులకునెలకు పదివేల రూపాయలు స్కూల్ అసిస్టెంట్లకు నెలకు 12,500 రూపాయలు గౌరవ వేతనం ఇవ్వబడుతుందన్నారు ఈ నియామకాలు తాత్కాలిక ప్రాతిపదిక పైన భర్తీ చేస్తున్నామన్నారు, ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు

# ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం



దొర్నిపాడు ఆగస్టు 14 పల్లె వెలుగు న్యూస్ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా లో మండలాల పర్యటనలో బాగంగా దొర్నిపాడు మండలం లో వీఆరా మండల అధ్యక్షులు కిట్టు మాదిగ అధ్యక్షతన మండలసమావేశంశు క్రవారంఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఇంచార్జి పులికుంట్ల గోపి మాదిగ పాల్గొన్నట్లు ఆయన తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతుజిల్లాలో ఎన్ని మండలలైతే ఉన్నాయో అన్ని గ్రామాల మరియు మండలాల కమిటీలు జెండా దిమ్మెలు పూర్తి స్థాయిలో నిర్మాణం చేసుకొని సెప్టెంబర్ 9 తేదీన వరంగల్లో జరుగబోయే కార్యక్రమములో అందరినీ పాల్గొనేలా చేసి జరుగబోయే ఆ కార్యక్రమం ను జయప్రదం అయ్యేలా చూడాలని ఆయన తెలియ జేయడం జరిగింది అన్నారు, ఈ కార్యక్రమములో ఆళ్లగడ్డ ఇంచార్జి ఎజూ ఓబులేష్ మాదిగ, ఉయ్యాలవాడ మండల ఇంచార్జి ఘన మద్దిలేటి మాదిగ, ఎంజూ ఉపాధ్యక్షులు పరమెష్,మాదిగ, ఎంజూ అధికార ప్రతినిధి మాధవ గౌరవ అధ్యక్షుడు ఓబులపతి మీఖీ మండల అధ్యక్షులు బాలు మాదిగ పాల్గొన్నారు

# అర్హాత ఉన్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు




బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 14 : అర్హత ఉన్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ పద్మావతమ్మ పేర్కొన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ ద్వారా వచ్చిన అభ్యంతరాలపై రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపడుతున్నారు. వచ్చిన అభ్యంతరాలపై, వాటికి సంబంధించిన, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సేకరించి వాటిని పరిశీలించారు. వచ్చిన అభ్యంతరాలపై నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ పేర్కొన్నారు. ఈ విషయంలో ఓటర్లు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రతి పౌరుడికి ఓటు హక్కుకు భంగం కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు, సూపర్వైజర్లు నాగేశ్వరయ్య, నరసింహులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

# వాల్మీకులను ఎస్టీల్లో చేర్చకపోతే తగిన మూల్యం తప్పదు!








పల్లె వెలుగు –?ప్యాపిలి వాల్మీకులను ఎస్టీల్లో చేర్చకపోతే తగిన మూల్యం తప్పదని రాష్ట్ర వాల్మీకి అధ్యక్షులు పులి కొండన్న, ప్రధాన కార్యదర్శి లాలు స్వామి, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం తమ న్యాయబద్ధమైన డిమాండైన ఎస్టీ హోదాను సాధించుకోవడానికి వాల్మీకి సామాజిక వర్గం సమరశంఖం పూరించింది. ప్యాపిలి మండల కేంద్రంలో వాల్మీకులు కదం తొక్కారు. స్థానిక బనగానపల్లె అడ్డరోడ్డు నుండి వేలాదిగా తరలివచ్చిన వాల్మీకి బంధువులు, ప్రజా సంఘాల నాయకులు భారీ ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని వాల్మీకి విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వాల్మీకి విగ్రహం వద్ద సభ నిర్వహించారు. మాట తప్పిన నాయకులు -- దగా పడ్డ వాల్మీకులు బహిరంగ సభను ఉద్దేశించి వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు, వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇద్దరూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మాట తప్పారని ఆరోపించారు.

?ఎన్నికల సమయంలో ఓట్ల కోసం పెద్ద పెద్ద హామీలు ఇచ్చి,గెలిచిన తర్వాత వాల్మీకుల హక్కులను, వారి ఆశలను గాలికొదిలేశారు.

?ఎస్టీ హోదా ఇచ్చే వరకు విశ్రమించేది లేదు!

?సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా తీవ్రంగా వెనుకబడిన వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం ద్వారానే సమన్యాయం జరుగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరిచి వాల్మీకులను తక్షణమే ఎస్టీ జాబితాలో చేర్చాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో అన్ని రాజకీయ పార్టీలకు వాల్మీకుల ఆగ్రహ జ్వాలలు తగలక తప్పదని హెచ్చరించారు. ఎస్టీ హోదా ప్రకటించకపోతే ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఖరాకండిగా తేల్చిచెప్పారు. ఈ

?కార్యక్రమంలో ?శ్రీనివాసులు?బాల రంగయ్య,?నాగరాజు, కొండయ్య ,?రామాంజి వెంకటేషు,


?చెన్నకేశవులు

జయరాం,?రాజు,?హనుమప్ప,జింకలప్రతాఫ్,ఉగ్ర నరసింహ, రంగనాయకులు పాల్గొన్నారు.

---

# నంద్యాలలో పలు వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి .

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల నియోజకవర్గంలో నిర్వహించిన పలు శు





భకార్యాలలో మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని చాపిరేవుల గ్రామం, మూలసాగరం పరిధిలోని ఆర్కె ఫంక్షన్ హాల్, అలాగే 36వ వార్డు రామ్నాథ్ రెడ్డి నగర్‌లలో జరిగిన వివాహ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం, అక్కడకు వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలను ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా జి. స్వాములు

**-పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ**

**-ఘనంగా సన్మానించిన వాల్మీకి సేవా సమితి, వైఎస్సార్‌సీపీ నాయకులు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) కర్నూలు జిల్లా లీగల్ సెల్



అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది జి. స్వాములు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారిక నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన నియామకం పట్ల న్యాయవాద వర్గాలతో పాటు పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

ఘనంగా సన్మానం -- శుభాకాంక్షల వెల్లువ:నూతనంగా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జి. స్వాములను పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సన్మానించిన వారిలో వాల్మీకి సేవా సమితి రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ మనోహర్, ప్రముఖ నాయకులు శ్రీరామ్‌నగర్ బాబు, ఇర్ఫాన్, సాయిశేఖర్ తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ--- జి. స్వాములు సమర్థవంతమైన న్యాయవాదిగా, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో లీగల్ సెల్ మరింత చురుగ్గా పనిచేస్తుందని, న్యాయపరమైన అంశాల్లో పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి ఆయన సేవలు ఎంతో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# టిప్పర్ ఢీకొని గొర్రె మృతి

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని తెలుగంగ




కాలువ వద్ద టిప్పర్ ఢీకొని గొర్రె మృతి చెందింది. శుక్రవారం బసాపురం నుంచి నేషనల్ హైవే రోడ్డుకు మట్టి తరలిస్తుండగా గొర్రెను ఢీకొని మృతి చెందిందని కర్ణాటక రాష్ట్రం బలగం జిల్లాకు చెందిన బీరప్ప, మాలప్ప, ముత్తప్ప లు వాపోయారు. మృతి చెందిన గొర్రె



విలువ రూ.15 నుంచి 20 వేలు ఉంటుందన్నారు. టిప్పర్ ని ఆపిన ఆపకుండా వెళ్లిపోయారన్నారు. ఈ ఘటనతో బాధితులు సుమారు 20 పైగా టిప్పర్ల వరకు నిలిపివేశారు. అధికారులు న్యాయం చేయాలని కోరారు. నిత్యం పదుల సంఖ్యలో టిప్పర్లు అతివేగంతో మట్టిని రవాణా చేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఏవైనా ప్రమాదాలు జరిగితే సమాధానం చెప్పకుండా వెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మహానంది క్షేత్రంలో శ్రావణమాస పూజలు





మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి శ్రావణమాసం వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మొదటి శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు అభిషేక అర్చన పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు వివిధ రకాల పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అందించిన వంద చీరలను ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ అలంకారం భక్తులను ఆకట్టుకుంది. శ్రావణమాసం తోలి శుక్రవారం కావడంతో కర్ణాటక, మహారాష్ట్ర, రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు

# హర్ ఘర్ తిరంగా' ర్యాలీలో పాల్గొన్న

## జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మండల అధికారులు..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల





జిల్లా గడివేముల మండలం మండల అధికారులు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి విద్యార్థుల

ఆధ్వర్యంలో శుక్రవారం 'హర్ ఘర్ తిరంగా' భారీ ర్యాలీ నిర్వహించారు. 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీలో ఉత్సహంగా జాతీయ జెండాలతో ర్యాలీలో పాల్గొనడం సంతోషంగా ఉందని, మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణ రెడ్డి , మండల డెవలప్మెంట్ ఆఫీసర్ వాసుదేవ గుప్తా విద్యాసంస్థల నుండి భారీగా తరలివచ్చిన విద్యార్థులతో కలిసి హై స్కూల్ నుండి గడివేముల పాత బస్టాండ్ వరకు డ్రస్సులతో. మూడు రంగుల జాతీయ జెండాలను చేతబూని విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ మండలంలోని అన్ని శాఖల అధికారులు ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 79వ గణతంత్ర దినోత్సవం పూర్తిచేసుకుని 80, లో అడుగుపెడుతున్న సందర్భంగా హర్. ఘర్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటా మూడు రంగుల జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను చాటాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన ఎందరో మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, యువతలో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ జెండా పట్ల గౌరవాన్ని చాటాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుబ్బరామిరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, గడివేముల పోలీస్ సిబ్బంది,వ్యాయామ ఉపాధ్యాయులు భుజంగరావు,ఉపాధ్యాయులు , విద్యా వైద్య ,ఆరోగ్య ,అంగన్వాడి ,ఆశ వర్కర్లు, అన్ని శాఖల అధికారులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాయకత్వమే ఆకర్షణ: 'కోట్ల' సమక్షంలో భారీగా టీడీపీలోకి చేరికలు

**ప్యాపిలి మండలంలో వైఎస్సార్‌సీపీకి బిగ్ షాక్ 60 కుటుంబాలకు కండువాలు కప్పిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి**

పల్లె వెలుగు –?ప్యాపి ప్యాపిలి మండలంలో









తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి, నాయకుల నుంచి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి , యువ నాయకులు శ్రీ కోట్ల రాఘవేంద్ర రెడ్డి సమర్థవంతమైన నాయకత్వానికి ఆకర్షితులై మండలంలో భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. ప్యాపిలి మండల రాజకీయాల్లో ఇది తీవ్ర స ం చ ల న ం గా మా రింది.?బూరుగుల గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి ఐక్యంగా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, కోట్ల రాఘవేంద్ర రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, ధోనియోగవర్గ పరిశీలకులు గోవర్ధన్ రెడ్డి కలిసి నూతనంగా పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

?ప్రజా సంక్షేమమే చంద్రబాబు ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కోట్ల

?ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...

?ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారదర్శకమైన పాలన, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లో కొండంత విశ్వాసాన్ని నింపాయి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న టీడీపీ వైపు ఈనాడు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా అడుగులు వేస్తున్నారు."?రానున్న రోజుల్లో డోన్ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నుంచి మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా టీడీపీ పనిచేస్తోందని, కొత్తగా చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ యాదవ్, రాష్ట్రవాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ వలసల రామకృష్ణ,మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్

? నారాయణ మూర్తి,సింగిల్ విండో చైర్మన్

?సీమ సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, ?సుదర్శన్, ?నాగరాజు, ?హేమంత్ రెడ్డి, ?విష్ణువర్ధన్ రెడ్డి, ?చిన్ని కృష్ణ, పురుషోత్తం రెడ్డి, వెంకట రామిరెడ్డి, కంబగిరి స్వామి నాగిరెడ్డి, నా గే శ్వ ర రె డ్డి , ? రా మ కో టి రె డ్డి , రాజశేఖరరెడ్డి,?నాగరాజు, శివయ్య,కంబగిరి స్వామి, సమర, రాముడు,విజయ్, తిమ్మగురుడు,శివ, రామాంజనేయులు, చంద్రుడు, సర్వేష్, వెంకటేశ్వర్లు, రామ్మోహన్,

లక్ష్మీనారాయణ, మల్లికార్జున,

నెట్టుకల్లు, రంగమణి నాగిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, రామకోటిరెడ్డి, రాజశేఖరరెడ్డి, నాగరాజు, శివయ్య, కంబగిరి స్వామి, సమర, రాముడు, విజయ్ పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499

# సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం.

**-ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పద్మావతి నగర్ మెయిన్ రోడ్ లో స్టేడియం దగ్గరలో ఉన్న సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి లో శుక్రవారం నుండి ఆదివారం వరకు దేశ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఉచిత నవజాత శిశువులు,చిన్న పిల్లల వైద్య శిబిరం శుక్రవారం ప్రారంభించారు.

సూర్యన్ ఆసుపత్రి చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నయన్ బాబా, డాక్టర్ సునీత్ లు ఏర్పాటుచేసిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, లయన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ నయన్ బాబా,డాక్టర్ సునీత్ మాట్లాడుతూ నవజాత శిశువులకు వినికిడి పరీక్షలు,పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల



స్క్రీనింగ్ ఉచితంగా చేస్తున్నామని,చిన్నపిల్లల్లో త్వరితగతిన వినికిడి లోపం గుర్తిస్తే సరిచేయడానికి ఆస్కారం ఉంటుందని, అదేవిధంగా గుండె జబ్బులు ఉన్నట్లయితే సరైన సమయంలో ధైర్యాన్ని చికిత్స ద్వారా వారు ఆరోగ్యంగా ఎదగడానికి దోహదపడుతుందని అన్నారు. 2500 విలువగల పరీక్షలు ప్రతి శిశువుకు చేస్తున్నామని తెలిపారు. ప్రతి శిశువు ఆరోగ్యంగా ఎదగాలన్నదే మా ఆశయమని తెలిపారు.ఆదివారం సాయంత్రం వరకు నిర్వహించే ఈ వైద్య శిబిరాన్ని నంద్యాల జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి లో నవజాత శిశువులు, చిన్నపిల్లల కోసం మూడు రోజులపాటు దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం, ఖరీదైన పరీక్షలు ఉచితంగా చేయడం అభినందనీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నయన్ బాబా, డాక్టర్ సునీత్, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నాగమణి ,డాక్టర్ మణిదీప్ ,ఆసుపత్రి డైరెక్టర్లు నాగ కుమార్, సుధాకర్ ,ఆసుపత్రి సిబ్బంది,శిబిరంలో చూపించుకోవడానికి శిశువులను తీసుకొచ్చిన తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిసిప్లినరీ కేసులు, ప్రెసిడెన్షియల్ ఆర్డర్, నూతన జాబ్ క్యాలెండర్‌పై సమీక్షించిన సాధారణ పరిపాలన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్ఎస్ రావత్.

**సమీక్షకు హాజరైన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



జిల్లాలోని డిసిప్లినరీ కేసులు, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అమలు, నూతన జాబ్ క్యాలెండర్‌కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల కార్యదర్శులతో తో కలిసి సాధారణ పరిపాలన శాఖ చీఫ్ సెక్రటరీ ఎస్.ఎస్. రావత్ సమీక్షించగా జిల్లా నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా, డి ఆర్ ఓ రాము నాయక్, కలెక్టరేట్ ఎ ఓ సుభాకర్రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న డిసిప్లినరీ కేసుల వివరాలు, వాటి ప్రస్తుత స్థితి, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అమలులో భాగంగా స్థానిక అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాల్లో కల్పించాల్సిన ప్రాధాన్యత, జోనల్ విధానం తదితర అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.నూతన జాబ్ క్యాలెండర్ కు సంబంధించి జిల్లాల వారీగా ఖాళీ పోస్టుల వివరాలు, శాఖల వారీగా భర్తీ చేయాల్సిన పోస్టులు, నియామక ప్రక్రియకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. ఖాళీల వివరాలను సమగ్రంగా సిద్ధం చేసి, నియామక ప్రక్రియను నిర్ణీత కాల పరిమితిలో పూర్తి చేయాలని తెలిపారు.

# 15 గొర్రెలు, స్కార్పియో వాహనం స్వాధీనం

మహానంది, పల్లె వెలుగు



దొంగతనం కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల మేరకు..గోస్పాడు మండలం దీబగుంట్ల గ్రామానికి చెందిన వాకు సుబ్బరాయుడు, కర్ణాటక రాష్ట్రం, బెల్గాం జిల్లా గొర్రెల కు చెందిన దివిటె గౌడ (గౌడప్ప) ముత్తప్ప, కర్రెప్పలు 1500 గొర్రెల లను, పది రోజుల నుండి ఆర్ఎస్ గాజుల పల్లె గ్రామ పొలిమేరలో మేపుకుంటూ అక్కడే కంచేతో భద్రపరుచుకునే వారన్నారు. ఈ నెల 9, 10 తేదీలలో అర్థరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కంచెను కట్ చేసి రూ.1.50 లక్షల పదిహేను గొర్రెలను అపహరించుకొని పోయారన్నారు. బాధితుడు సుబ్బరాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామన్నారు. నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు,నంద్యాల సబ్ డివిజన్ అధికారి సుస్మిత పర్యవేక్షణలో నంద్యాల రూరల్ సర్కిల్ శ్రీనివాసులు రెడ్డి, మహానంది ఎస్సై, సిబ్బంది గంగాధర్, బాల హుస్సైన్, జనార్ధన్ లు విచారణ చేపట్టామన్నారు.నంద్యాల మండలం, చాపిరేవుల ఫ్లైఓవర్ బ్రిడ్జ్ సమీపాన నేషనల్ హైవే 40 సర్వీస్ రోడ్డు నదికి వెళ్ళే మట్టి దారిలో బేతంచెర్ల మండలం, బుగ్గానిపల్లె తాండాకు చెందిన రామవత్ ధర్మా నాయక్,పాణ్యం గ్రామాలకి చెందిన జయంపు మహేష్, తోట కొత్తూరయ్యలను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి 15 గొర్రెలు , ఒక స్కోర్పియో వాహనం ను, ఒక వైర్ కట్టర్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ముద్దాయిలను మెజిస్ట్రేట్ ముందు హాజరపరచగా 14 రోజులు రిమాండ్ విదించారన్నారు.నిందితులను అరెస్టులో కీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులు,సిబ్బందిని ఎస్పీ, ఏఎస్పీ అభినందించారు.

# 2047 నాటికి వికసిత్ భారత్ సాధనే లక్ష్యం: మంత్రి టీజీ భరత్

**ఘనంగా మున్సిపల్ కార్పొరేషన్ బైక్ ర్యాలీ..**

**రాజ్ విహార్ నుంచి ఏ.క్యాంప్ వరకు బైక్ నడిపిన మంత్రి, కమిషనర్**

**ఉయ్యాలవాడ విగ్రహానికి నివాళి.. స్కై లిఫ్ట్ క్రేన్ వాహనం ప్రారంభం**

**కర్నూలు కార్పొరేషన్,**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికీ అందేలా పునరంకితం కావాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) సాధించడమే మనందరి లక్ష్యం కావాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో మంత్రి టీజీ భరత్, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.

**జాతీయ జెండాలతో హోరెత్తిన వీధులు:**

రాజ్ విహార్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ ఏ.క్యాంపులోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం వరకు ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. జాతీయ జెండాలు చేతబూని అధికారులు, యువత చేసిన దేశభక్తి నినాదాలతో కర్నూలు నగర పురవీధులు మార్మోగాయి. అనంతరం తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ప్రజా భాగస్వామ్యంతోనే సంపూర్ణ ప్రగతి:**

ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యం తోడైనప్పుడే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక ప్రగతి, స్వయం సమృద్ధి, ఉపాధి కల్పన, అత్యాధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తూ యువత నవభారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

**నగర పరిశుభ్రతకు పౌరులూ సహకరించాలి: కమిషనర్ ఓబులేసు**

కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, అత్యుత్తమ మౌలిక వసతులతో తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.

**మొక్కలు నాటిన మంత్రి.. స్కై లిఫ్ట్ వాహనం ప్రారంభం:**

ర్యాలీ అనంతరం జొహరాపురం ఇందిరమ్మ గృహాల సముదాయం వద్ద మంత్రి టీజీ భరత్, కమిషనర్ చల్లా ఓబులేసు మొక్కలు నాటారు. అనంతరం నగరంలో వీధి దీపాల మరమ్మతుల కోసం నూతనంగా సమకూర్చిన 'స్కై లిఫ్ట్ క్రేన్ వెహికల్' (లాడర్)ను జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈలు శ్రీనివాసన్, కృష్ణలత, ఏఈ విజయరామరాజు, ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ జగదీష్‌తో పాటు కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పించాలి.

**చలో ప్యాపిలికి బయలుదేరిన రుద్రవరం మండల వాల్మీకులు.**



రుద్రవరం. పల్లె వెలుగు : వాల్మీకులకు ఎస్టీ హోదా సాధనే లక్ష్యంగా ఎంవీఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు 14వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్యాపిలి జాతీయ రహదారిపై నిర్వహించే 'చలో ప్యాపిలి' (ఎస్టీ స్టేటస్ సాధన నిరసన) కార్యక్రమానికి రుద్రవరం మండలం వాల్మీకి సంఘం నాయకులు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 179 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికి, దశాబ్దాలుగా వాల్మీకులకు జరుగుతున్న చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన లో పాల్గొన్నట్లు తెలిపారు. విద్యా, ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించి రాజ్యాంగపరమైన హక్కులను పక్కాగా అమలు చేయాలని కోరుతూ, వాల్మీకుల భవిష్యత్ మరియు స్వాభిమానం కోసం చేస్తున్న ఈ పోరాటంలో వాల్మీకు లు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు బోయ వెంకటసుబ్బయ్య నెంబర్ వన్ హుస్సేన్,, బాలు, మధు, హోటల్ రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు

# రుద్రవరంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ





రుద్రవరం. పల్లె వెలుగు : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన రుద్రవరంలో 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీ ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ తహాశీల్దార్ చంద్రశేఖరయ్య ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం నుండి అమ్మవారి శాల సెంటర్ వరుకు మువ్వన్నెల జెండాలతో జాతీయ జెండా విశిష్టత నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అమ్మవారి శాల సెంటర్ వద్ద నశా ముక్త్ భారత్ అధికారులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని మన ఐక్యతను చాటి చెప్పాలని, జాతీయ జెండా దేశ గౌరవానికి సమగ్రతకు సార్వభౌమాధికారానికి చిహ్నమని కుల మతాల కతీతంగా దేశభక్తిని చాటే జాతీయ జెండాను అందరూ ఎగురవేయాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఎంఈఓ వెంకటస్వామి రెడ్డి, ఎస్సై జయప్ప, హెడ్మాస్టర్ వెంకటరమణ తోపాటు పలువురు అధికారులు విద్యార్థులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన ప్రభుత్వ సామూహిక మరుగుదొడ్డి స్థలం.



రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో పంచాయితీ కి చెందిన స్థలం ఆక్రమణకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు చిన్నకంబలూరు గ్రామ పంచాయితీకి సంబంధించిన 483 సర్వేనెంబర్ లో గల స్థలాన్ని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించి ఆ స్థలంలో పెద్ద పెద్ద బండలు పాతినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇదే నెంబర్ లో కాలనీ వాసుల సౌకర్యార్థం అధికారులు సామూహిక మరుగుదొడ్డిని నిర్మించారు. ప్రస్తుతము సామూహిక మరుగు దొడ్డి శిథిలావస్థకు చేరిందన్నారు. దీంతో ఆ స్థలము ఖాళీగా ఉండటంతో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆ స్థలాన్ని ఆక్రమించి ఆక్రమించిన స్థలంలో ఈ స్థలం నాదేనంటూ పెద్ద పెద్ద రాతి బండలను పాతినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వము సామూహిక మరుగుదొడ్లను పూర్తిగా నిషేధించడం తో ఆ స్థలాల్లో గ్రామస్తుల తీర్మానాల మేరకు గ్రామానికి అవసరమయ్యే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తుంటే ఈ గ్రామంలో ఇలా దౌర్జన్యంగా గ్రామానికి చెందిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడం అన్యాయమని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమించిన స్థలం పై విచారణ జరిపి ఆక్రమణకు గురైన స్థలాన్ని స్వాధీన పరచుకునేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# 16 నుంచి అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టులకు దరఖాస్తులు

**పాఠశాలల వారీ ఖాళీల వివరాలు ఎంఈవోల ఈ-మెయిల్స్‌కు పంపిన డీఈవో కార్యాలయం**

**కర్నూలు ఎడ్యుకేషన్,**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంజూరైన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైంది. మండలాలు, పాఠశాలలు, సబ్జెక్టులు మరియు మాధ్యమాల (మీడియం) వారీగా కేటాయించిన ఖాళీల వివరాలను సంబంధిత మండల విద్యాశాఖ అధికారుల (వీజూం) అధికారిక ఈ-మెయిల్ ఐడీలకు పంపించినట్లు డీఈవో కార్యాలయ ఏడీ (స్కీమ్స్) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ వివరాలను ఎంఈవోలు క్షుణ్ణంగా పరిశీలించి, మండలాల వారీగా పత్రికా ప్రకటన (ప్రెస్ నోట్) విడుదల చేయాలని సూచించారు. అర్హులైన అభ్యర్థుల నుంచి ఈ నెల 16వ తేదీ (ఆదివారం) నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ నియామకాలకు సంబంధించిన తదుపరి మార్గదర్శకాలను త్వరలోనే ప్రత్యేకంగా జారీ చేస్తామని పేర్కొన్నారు. ఖాళీల వివరాలకు సంబంధించిన ఈ-మెయిల్ అందని ఎంఈవోలు డీఈవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ అనిల్ (మొబైల్ నం: 97041 44527)ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# అహోబిలం క్షేత్రంలో మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి దంపతులు పూజలు





ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 14 పల్లె వెలుగు ప్రముఖ పుణ్య క్షేత్రమైన అహోబిల లక్ష్మీ నరసింహ స్వామిని మాజీ ఎమ్మెల్సీ, కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి గంగుల ఇందిరమ్మ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారు దిగువ అహోబిలం చేరుకోగానే అహోబిలం మఠం ఇన్చార్జి సీఈవో మాధవన్, వేద పండితులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి, అమృతవల్లి అమ్మవారికి అష్టోత్తర, కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం వారికి అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, నాసారి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు నాసారి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499

## ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం: కమ్మరి పార్వతమ్మ

### 37వ వార్డులో ఘనంగా '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం' ఇంటింటి ప్రచారం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో  రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే పరమావధిగా, సర్వతోముఖాభివృద్ధే



ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు మండలం 37వ వార్డు పరిధిలోని ఆచారి బంక్, బుడగ జంగాల లైన్ ప్రాంతాల్లో నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ పాలనా విజయాలు:

ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌ఛార్జ్ సుతారు రాఘవేంద్ర, సీనియర్ నాయకులు ఇమ్మానియేల్, యూనిట్ ఇన్‌ఛార్జ్ ఖాదర్ వలి, బూత్ ఇన్‌ఛార్జ్‌లు బాలకృష్ణ, సుబ్బరాయుడు, గడ్డం వెంకటేష్, అనిల్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు జంగాల వెంకటేశ్వర్లు, గానిగ పెద్ది, గానిగ సుంకన్న, ధూపం శంకర్, గానిగ సుధాకర్, ప్రసాద్, దాసరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ం

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో  ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన



లక్ష్యమని పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి స్పష్టం చేశారు. కర్నూలు సమీపంలోని మాధవినగర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 'గ్రీవెన్స్ డే' (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో ఆమె ఎా ల్గా న్నా ం´ ం . నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి స్వయంగా వినతిపత్రాలను (అర్జీలను) స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారదర్శక పాలనకు కట్టుబడి ఉన్నాం: ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దేశిత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన ప్రజా పాలనను అందించేందుకు నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. అర్జీదారులు తెలిపిన సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారానికి మార్గం చూపాలని అధికారులకు సూచించారు.

## నంద్యాల నియోజకవర్గం నంద్యాల టౌన్ 37 వార్ద్ నందమూరి నగర్ కమిటీ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. పద్మశ్రీ




మందాక్రిష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు

ఎం.ఆర్.పి.ఎస్, ఎం ఎస్ పి నంద్యాల జిల్లా ఇంఛార్జి పులికుంట్ల గోపి మాదిగ అన్న సూచనల మేరకు.

నంద్యాల టౌన్ 37 వార్ద్ నందమూరి నగర్ లో కందుల విజయ్ మాదిగ  ఆధ్వర్యంలో ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి వార్ద్ కమిటీ వేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల మండలం మరియు టౌన్ ఎం ఆర్ పి ఎస్,  ఎం ఎస్ పి ఇంచార్జీ గద్దల సామేల్ మాదిగ,

ఎం ఆర్ పి ఎస్ నంద్యాల మండలం అధ్యక్షులు మరియు నంద్యాల టౌన్ కో ఇంఛార్జి

సానికల రాము మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ మందాక్రిష్ణ మాదిగ అన్న మనకు సాధించిన వర్గీకరణ ఫలాలు మాదిగలకు దక్కాలి అంటే మనకు విద్య ఒక్కటే మార్గం అని చెప్పడం జరిగింది . కావున మనం పిల్లలను చదివించుకుని ప్రయోజకులను చేయాలని పద్మశ్రీ మందాక్రిష్ణ మాదిగ అన్న ఆశయం ఆలోచన అని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు
గోపాలం తిమ్మప్ప మాదిగ ,
కందుల విజయ్ మాదిగ,
గోపాలం వెంకటేష్ మాదిగ,
కందుల దేవరాజ్ మాదిగ,
గోపాలం నాగరాజు మాదిగ,
కందుల మహేష్ మాదిగ,
భూపనపాటి హర్ష కేదార్,
శివ ప్రసాద్ మరియు మహిళలు భవిష్యత్ తరాల పిల్లలు పాల్గొనడం జరిగింది.

## దేశాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే గౌరు చరిత

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో  విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ దేశ



ప్రగతిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 600 మంది విద్యార్థులు 80 అడుగుల భారీ జాతీయ పతాకాన్ని చేతబూని నగరంలో ప్రదర్శన చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గౌరు చరితతో పాటు సెట్కూర్ సీఈఓ డాక్టర్ వేణుగోపాల్, ఘ్రాజుఔ×ణజ డైరెక్టర్ నాగముని హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు.

నైపుణ్యాలతోనే బంగారు భవిష్యత్తు:

సెట్కూర్ సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకుని మంచి ఉద్యోగాలను సాధించడమే కాకుండా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలన్నారు. జాతీయ పతాకం మన సమైక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. అనంతరం ఘ్రాజుఔ×ణజ డైరెక్టర్ నాగముని మాట్లాడుతూ.. వృత్తి విద్యా కోర్సుల ద్వారా యువత ఉపాధి అవకాశాలను



అందిపుచ్చుకుని స్వయం సమృద్ధి సాధించాలని, నైపుణ్యమున్న యువతే దేశానికి చోదకశక్తి అని తెలిపారు.

ఆకట్టుకున్న భారీ తిరంగా ర్యాలీ:

ఈ ర్యాలీ బి.క్యాంప్ నుంచి ప్రారంభమై సి.క్యాంప్, గాయత్రి ఎస్టేట్ మీదుగా బిర్లా గేట్ వరకు సాగింది. అనంతరం తిరిగి బి.క్యాంప్ సర్కిల్ మీదుగా కళాశాల ప్రాంగణానికి చేరుకుంది. విద్యార్థుల దేశభక్తి నినాదాలతో పురవీధులు మార్మోగాయి.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది మల్లికార్జున, విజయశేఖర్, కృష్ణమోహన్, సోమేశ్, శారదీ పటేల్, ఉల్గోజీ రావు, శ్రీధర్ మూర్తి, బాల శంకర్, సుజాత, గిరిజా రాణి, సాయి శ్రావణి, జసింత, లావణ్య తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మన భూమా మన ధీమా కార్యక్రమంలో



**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**
**ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం**
**ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 14 పల్లె వెలుగు

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు శుక్రవారం నాడు ఆమె

ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో తెలుగుదేశం పార్టీ రెండు సంవత్సరాల అభివృద్ధి పాలన మరియు "మన భూమా -- మన ధీమా" కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రజలను, కార్యకర్తలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు

సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, సంబంధిత మున్సిపల్ అధికారులను కూడా వెంట తీసుకువచ్చి అక్కడికక్కడే సమస్యలను పరిశీలించారు

లైటింగ్ సమస్యలు , డ్రైనేజీ సమస్యలు , రోడ్ల సమస్యలు కావచ్చు.. చిన్న సమస్య అయినా, పెద్ద సమస్య అయినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు ప్రజల సమస్యల పరిష్కారం కోసం మేము స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి పనిచేస్తున్నా మనీ ఎమ్మెల్యే అన్నారు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతిరోజూ ప్రజల సమస్యలను తెలుసుకునే విధంగా పనిచేస్తున్నారని అదే సమయంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్తున్నామన్నారు

కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించడమే మా లక్ష్యం. డీఎస్సీ, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్య, యువతకు ఉద్యోగ అవకాశాలు, అభివృద్ధి.. ఇలా ప్రతి అంశంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని.

వైఎస్ఆర్‌సీపీ నాయకులు చేస్తున్న ధర్నాలు, దీక్షలు ఎందుకో ప్రజలకు కూడా అర్థం కావడం లేదన్నారు ఇటీవల కర్నూలుకు మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి  వచ్చారు. అయితే ప్రజల సమస్యలపై స్పష్టమైన కార్యాచరణను చెప్పడం కంటే కేవలం రాజకీయ ప్రచారం కోసమే వచ్చినట్లు కనిపించిందని అని అన్నారు

ఒక వ్యక్తి తప్పు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం సహజం. కానీ ఆ ఘటనలో బాధితురాలైన మహిళకు అండగా నిలబడటం, ఆమెకు ధైర్యం చెప్పడం కూడా అంతే ముఖ్యమైన విషయం. బాధితులకు అండగా నిలబడకుండా, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరించడం సరైన పద్ధతి కాదు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు

డీఎస్సీ విషయంలో వైసీపీకి ప్రజలే సమాధానం చెబుతారు అని ఎమ్మెల్యే అన్నారు.

డీఎస్సీ విషయంలో కూడా వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున దీక్షలు, ధర్నాలు చేస్తున్నామని చెబుతున్నారు. కానీ ఈ ఆందోళనల్లో నిజంగా డీఎస్సీ రాసిన యువత ఎంతమంది ఉన్నారు? ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత ఎంతమంది ఉన్నారు?

డీఎస్సీ విషయంలో గతంలో ఏం చేశారు? ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటుంటే, రాజకీయ ప్రయోజనాల కోసం ఆందోళనలు చేయడం ప్రజలకు అర్థం కావడం లేదన్నారు

నిజంగా యువతకు అన్యాయం జరిగి ఉంటే, ఆ యువతే ముందుకు వచ్చి మాట్లాడాలి. కానీ ప్రజలు, నిరుద్యోగులు, డీఎస్సీ అభ్యర్థులు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారు. అందుకే వైసీపీ చేస్తున్న రాజకీయాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని ఎమ్మెల్యే అన్నారు

మీరు ఎన్ని దీక్షలు చేసినా, ఎన్ని ధర్నాలు చేసినా.. ప్రజలకు వాస్తవాలు తెలుసు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఇక ( ఎ´ జ ల







పనిచేయవని తెలిపారు

జగన్ పర్యటనపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కామెంట్స్..

జగన్‌మోహన్ రెడ్డి  పర్యటనకు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చారని, అది గొప్ప విజయమని వైసీపీ నాయకులు చెప్పుకోవచ్చు. కానీ జనసమీకరణ చేయడం మాత్రమే రాజకీయ విజయం కాదని

ప్రజల సమస్యలపై నిలబడటం, ప్రజలకు అందుబాటులో ఉండటం, అభివృద్ధి చేయడం, నమ్మకాన్ని పొందడం నిజమైన విజయం అన్నారు

గతంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను మర్చిపోలేదు. అందుకే ప్రజలు మళ్లీ ఎవరిని నమ్మాలి, ఎవరికి అవకాశం ఇవ్వాలి అన్నది చాలా స్పష్టంగా వేయించుకుంటున్నామని  తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ప్రజలకు అందుబాటులో గ్రీవెన్స్ వ్యవస్థ

ప్రజల సమస్యలు చెప్పుకోవడానికి కూటమి ప్రభుత్వం అనేక మార్గాలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు

ప్రతి శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నాం. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమం జరుగుతోంది. అదేవిధంగా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సాప్ గ్రీవెన్స్ వ్యవస్థ ద్వారా కూడా ప్రజలు తమ సమస్యలను ఫోటోలతో సహా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లవచ్చున్నారు

అంటే ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అవకాశం కల్పిస్తుందని

కాబట్టి ప్రజల మధ్య లేని సమస్యలను సృష్టించి, రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం మానుకోవాలి. నిజంగా ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే, ఆ సమస్యపై మేమే ముందుండి పోరాడతాం.

ఆళ్లగడ్డ ప్రజలకు ఏ సమస్య వచ్చినా మాకు నేరుగా తెలియజేయండి. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి, పరిష్కరించడానికి మేము ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు

ప్రజల సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం -- ఇవే మా ప్రధాన లక్ష్యాలు అని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు అమ్మవారి శాలలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు శుక్రవారం నాడు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్థానిక కన్యకాపరమేశ్వరాలయాన్ని  సందర్శించారు ఎమ్మెల్యే ఆలయం చేరుకోగానే  ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు కమిటీ సభ్యులు స్వాగతం పలికారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అమ్మవారిని మొక్కుకున్నారు ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి కిషోర్. బాలస్వామి అధికారులు మాజీ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గుండా మనీ  ,శబరిష్  సత్యం,  శ్రీనివాసరెడ్డి నాగాంజనేయులు బీరువాల భాస్కర్ టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు,